# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 15 అక్టోబర్ 2024

Digital Edition


# చిరాగ్ పాశ్వాన్ కు 'జడ్ కేటగిరి' భద్రత..



ప్రజా గొంతుక డెస్క్ లోక్ జన శక్తి పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ భద్రతను పెంచుతున్నట్లు ప్రకటించింది.అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ భద్రతను పెంచుతున్నట్లు ప్రకటించింది. సీఆర్పీఎఫ్ బలగాలతో 'జడ్' కేటగిరి భద్రత ను కల్పించింది.మేరకు కేంద్ర హెూం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 10 నుంచి ఆయనకు ఈ భద్రత కల్పించినట్టు తెలిపింది. అయితే ఇందుకు కారణం ఏమిటనేది మాత్రం వెల్లడించలేదు. చిరాగ్ పాశ్వాన్ (41) కు ఇంతకుముందు సాయుధ సరిహద్దు దళం భద్రత కల్పించేది. సెంట్రల్ పారామిలటరీ బలగాలకు చెందిన చిన్న టీమ్ ఆయన భద్రతను చూసుకునేది. కొత్తగా కేటాయించిన జడ్ కేటగిరి సెక్యూరిటీతో ఆయకు సీఆర్పీఎఫ్ భద్రత కల్పిస్తుంది.సుమారు 36 మంది పారామిలిటరీ కమెండోలు వివిధ షిఫ్టుల్లో పనిచేస్తారు. ఈ కమెండోలు రేయింబవళ్లు ఆయనకు భద్రత కల్పిస్తారు. 10 మంది కమెండోలను ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేశారు. సీఆర్పీఎఫ్ భద్రత కల్పిస్తున్న ప్రముఖుల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్, కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు వీఐపీలు, కేంద్ర మంత్రులు ఉన్నారు.

# ఉత్కంఠ భరితంగా కర్రల సమరం

ప్రజా గొంతుక డెస్క్ మాళ మల్లేశ్వరస్వామి దసరా బన్ని ఉత్సవాల్లో ఈ ఏడాది కూడా రక్తం చిమ్మింది. కర్నూలు జిల్లా హెుళగుంద మండలం దేవరగట్టులో విజయదశమి సందర్భంగా శనివారం అర్ధరాత్రి తర్వాత మొదలైన బన్ని ఉత్సవంలో సంప్రదాయ ఆచారమే గెలిచింది. స్వామివారి కల్యాణోత్సవం అనంతరం విజయోత్సవంలో భాగంగా ఉత్కంఠ భరితంగా జరిగిన జైత్రయాత్ర (కర్రల సమరం)లో 95 మందికి గాయాలు కాగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి.తలలు పగిలి, దివిటీలు తగిలి, కిందపడి చేతులు విరిగి.. ఇతర గాయాలతో పరిస్థితి విషమంగా ఉన్న వారికి స్థానిక హెల్త్ క్యాంప్లో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఆదోని, ఆలూరు, గుంతకల్లు, కర్నూలు ఆస్పత్రులకు తరలించారు. మిగిలిన వారికి హెల్త్ క్యాంప్లో చికిత్స అందించారు. శనివారం అర్ధరాత్రి ప్రారంభమైన మాళ మల్లేశ్వరస్వామి జైత్రయాత్ర ఆదివారం ఉదయం వరకు సాగింది. ఉత్సవాలు నిర్వహించే నెరణికి, నెరణికి తండా, కొత్తపేట భక్తులు డోలు, మేళతాళాలతో ఇనుప తొడుగులు తొడిగిన రింగు కర్రలు, అగ్గి దివిటీలతో అర్ధరాత్రి 12.20 గంటలకు కొండపై ఉన్న స్వామివారి ఆలయానికి చేరుకున్నారు.ఒంటి గంట వరకు నెరణికి పురోహితులు, ఆలయ పూజారులు మాత మాళమ్మ, మల్లేశ్వరునికి అత్యంత వైభవంగా కల్యాణోత్సవం జరిపించారు. అనంతరం మాళమ్మ, మల్లేశ్వరుని విగ్రహాలతో పాటు పల్లకిని ఊరేగింపుగా కొండ దిగువకు వచ్చి మల్లప్ప గుడిలోని సింహాసన కట్ట మీద అధిష్టింపచేశారు. ఆ సమయంలో వారితో పాటు నిట్రవట్టి, బిలేహాల్, విరుపాపురం, ఎల్లార్తి, సుళువాయి, అరికెర, అరికెర తాండా, కురుకుంద, లింగంపల్లి తదితర గ్రామాల భక్తులు మొగలాయిల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల చేతుల్లో ఉన్న రింగు కర్రలు తగిలి చాలామంది గాయపడ్డారు.తలలు పగిలాయి. మొగలాయి ఆడుతున్న కొందరు కాగడాలతో దారి చేసుకుంటూ ముందుకు సాగారు. కొందరు అగ్గి కాగడాలను భక్తులపై విసిరి భయాందోళనకు గురి చేశారు. అనంతరం అక్కడి నుంచి మొదలైన జైత్రయాత్ర ముళ్లబండ, పదాలగట్టు, రక్షనడి, శమీ వృక్షం, బసవన్న గుడి మీదుగా ఉత్కంఠంగా ముందుకు సాగింది. స్వామి విగ్రహాలు సింహాసన కట్టకు చేర్చి జైత్రయాత్రను విజయవంతం చేసి భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు.



# ముమ్మాటికి ప్రభుత్వ హత్యే..



ప్రజా గొంతుక డెస్క్ విద్యావేత్త, మానవ హక్కుల కార్యకర్త ప్రొఫెసర్ సాయిబాబాది సహజ మరణం కాదని, అది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ఆరోపించారు. సోమవారం గన్పార్క్ వద్ద సాయిబాబా భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఈ సం ఆయన మాట్లాడు తూ..సాయిబాబా చనిపోయిన ఆయన సిద్ధాంతాలు బతికే ఉంటాయన్నారు. పదేండ్లు అన్యాయంగా అతడి నాగ్పూర్ జైల్లో బంధించారని విమర్శించారు. ఆయన హత్యకు అసలు దోషి ఎవరో ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు.

# హర్యానా ఇన్చార్జ్ రాజీనామా



ప్రజా గొంతుక డెస్క్ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడినసంగతి తెలిసిందే. దీంతో పార్టీ పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తున్నట్లు కాంగ్రెస్ హర్యానా ఇన్చార్జ్ దీపక్ బబారియా తెలిపారు. ఈ నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేసినట్లు సోమవారం ఆయన ప్రకటించారు. 'హర్యానా ఫలితాలు వెలువడిన మరుసటి రోజే రాజీనామా లేఖను పార్టీ హైకమాండ్కు పంపించా. అధిష్టానం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. నేను ఏ పదవిపై అత్యాశతో లేను. హర్యానా ఎన్నికల ఫలితాలు ఊహించలేనివి. సుమారు 15 స్థానాల్లో బీజేపీ సూచనల మేరకు ఈవీఎంల దుర్వినియోగం జరిగింది' అని మీడియాతో అన్నారు.

# మేయర్ పై కేసు నమోదు




ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదు చేశారు పోలీసులు. బతుకమ్మ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి డీజే సౌండ్స్ ఉపయోగించిన ఘటనలో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మితోపాటు మరో ఇద్దరు వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదు చేశారు అక్టోబర్ 10న సద్దుల బతుకమ్మ సందర్భం గా బంజారాహిల్స్ రోడ్ నం.12 లోని ఎన్బీటీ నగర్లో మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రాత్రి 11.45 గంటల తర్వాత కూడా డీజే సౌండ్స్ పెట్టడంతో తల్వార్ పట్టుకుని ఉన్న మేయర్ బెదించినట్లు వీడియోలు బయటకు వచ్చాయి. మేయర్ విజయలక్ష్మిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో కేసును సుమోటోగా స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసులు నమోదు చేశారు.

# మద్యానికే మత్తెక్కించేలా రికార్డు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో మద్యం విక్రయాలు మరోసారి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దసరా పండుగ నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం ఏరులై పారింది. పండగ జరిగిన పది రోజుల్లోనే రాష్ట్రంలో దాదాపు వెయ్యి కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. బార్లు, మద్యం దుకాణాలతో పాటు పబ్బుల్లోనూ విక్రయాలు భారీగా పెరిగాయి. దీంతో ఖజానాకు మద్యం భారీగా ఆదాయం సమకూరింది. హైదరాబాద్ నగరంలోనే భారీ విక్రయాలు జరిగినట్లు అధికారులు తేల్చారు. పండుగ చివరి రోజైన శని, ఆదివారాల్లో అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. మొత్తంగా ఈ 11 రోజుల్లో తెలంగాణలో వెయ్యి కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు అబ్కారీ అధికారులు చెబుతున్నారు. దీంతో మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ఖజానాకు తక్కువ కాలంలోనే భారీగా ఆదాయం సమకూరింది.రాష్ట్రంలో 2,260 మద్యం దుకాణాలు, 1,171 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటు పబ్బుల్లోనూ మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఏటా దసరా సందర్భంగా మద్యం విక్రయాలు భారీగానే జరుగుతుంటాయి. ఈసారి కూడా అదే అంచనాతో ఎక్సైజ్ శాఖ ముందస్తుగా భారీ మద్యం నిల్వలను సిద్ధం చేసింది. అదే విధంగా ఆర్డర్లు వచ్చాయి. బార్లు, మద్యం దుకాణాల్లో భారీగా నిల్వలు ఉంచారు. దసరా ప్రారంభానికి ముందే అమ్మకాల జోరు మొదలైంది. సెప్టెంబర్ 30, 2024 వరకు 2,838.92 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఇక అక్టోబర్ ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ.1,057.42 కోట్ల విలువైన 10.44 లక్షల కేసుల మద్యం విక్రయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదేవిధంగా 17.59 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. విక్రయాల్లో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, కరీంనగర్, నల్గొండ, వరంగల్ జిల్లాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పండుగ చివరి మూడు రోజులు అంతకు మించి అమ్ముడుపోయాయి. ఎక్సైజ్ డిపోల నుంచి రూ.205.42 కోట్ల విలువైన మద్యం రిటైల్ షాపులకు చేరింది. అందులో మద్యం, బీరు విక్రయాలు పోటీ పడ్డాయి. మనోళ్లు మద్యం తాగి మద్యానికే మత్తెక్కించేలా రికార్డు సృష్టించారు.

# పల్లెల్లో వెలుగులు నిండాలి

## పల్లె పండగ' వారోత్సవాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ ప్రారంభించారు. కృష్ణా జిల్లా కంకిపాడులో దీనికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,



ప్రారంభోత్సవాలు చేశారు. రూ.95. 15 లక్షలతో రోడ్లు, మినీ గోకులాలు, పునాదిపాడులో రూ.52 లక్షలతో 2 అంతర్గత రహదారులు, రూ.54 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు."మా ఆకాంక్ష అంతా ఒక్కటే. రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలి. యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.. పల్లెల్లో వెలుగులు నిండాలి. ఇవన్నీ జరగాలంటే వైకాపా ప్రభుత్వం దిగిపోవాలని గట్టిగా కృషి చేశాం. బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయి. సంకల్పంతో ముందుకెళ్లాం.. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు కోసం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుంది. ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదం ఇచ్చాం.నాలుగోదఫా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాకు స్ఫూర్తి. ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం. నాయకుడి కష్టం, అనుభవం రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసినవాళ్లం అవుతాం. అందుకే ఆరోజు కలిసి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నా. అప్పుడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని అనిపిస్తోంది. తెదేపా, భాజపా, జనసేన బలంగా నిలబడటం వల్లే ఇది సాధ్యమైంది. ప్రధాని మోదీ ఆశీస్సులు, భాజపా నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయి. క్యాబినెట్ సహా అధికారులతో జరిగే సమావేశాల్లో చూస్తుంటా. వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలంగా మాట్లాడుతుంటారు. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండలనేదానిపై దిశానిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. కాకినాడలో ఓ ఐఎఫ్ఎస్ అధికారి మా పేరు చెప్పి డబ్బులు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించాను. ఈ ప్రభుత్వంలో అలాంటి వ్యక్తుల ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను. లంచాల ప్రభుత్వం కాదిది.. నిలబడే ప్రభుత్వం" అని ఆయన వ్యాఖ్యానించారు.

# అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్14:నాగార్జున సాగర్ నియోజక వర్గం

నేటి బాలలే రేపటి పౌరులు... ఆటలు ఆరోగ్యానికి చాలా ఉల్లాసాన్నిస్తాయి..చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలినల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుమల మండలం పేరూరు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా పేరూరు గ్రామానికి చెందిన సిఐ ఆర్కపల్లి ఆంజనేయులు గ్రామ యువకులకు క్రికెట్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు దాతగా నిలిచారు. వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు ఒక సిస్టమెటిక్ తో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అలాగే చదువుతోపాటు క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉల్లాసాని ఇస్తాయి అని క్రీడల్లో కూడా రాణించాలని వారు సూచించారు.గెలుపొందిన జట్లకు బహుమతిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు గ్రామానికి చెందిన ఎస్సై పసుల శోభన్ బాబు, రాయనబోయిన రాంబాబు, గోపనబోయిన రామలింగయ్య, పసుల పురుషోత్తం, బుడిగ పర్వతాలు, బైర శ్రీకాంత్, యడవెల్లి నాగరాజు, యడవెల్లి శంకర్, గంటేకంపు రాజు, షేక్ మగ్బూర్, నాగ సైదులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు...

# శబరిమల పాద యాత్రను ప్రారంభించిన భక్తులు





**ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ అక్టోబర్ 14:**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ గ్రామానికి చెందినయాచమనేని దీపక్ మూడోసారి అయ్యప్ప మాల ధరించాడు. భూపతిపూర్ గ్రామానికి చెందిన ముక్కెర నరేందర్ ఆరోసారి అయ్యప్పమాల ధరించాడు. రామాజీపేట్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ ఐదోసారి అయ్యప్ప మాల ధరించాడు.ఈ ముగ్గురు భక్తులు సోమవారం రోజు రాయికల్ పట్టణ కేంద్రంలోని అభినవ శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలో దీక్షను స్వీకరించారు. అనంతరం వారి ఇంటి నుండి శబరిమల పాదయాత్రకు బయలుదేరారు. శబరిమల శ్రీ అయప్ప స్వామిని దర్శించుకోవడానికి ఈ యాత్ర ప్రారంభించినట్లు,సంప్రదాయ రీతిలో,నియమాలను పాటిస్తూ,స్వామి అయ్యప్ప వ్రతం ఆచరిస్తూ యాత్ర కొనసాగిస్తామని వారు తెలిపారు.ప్రతి సంవత్సరం, శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కోసం వేలాది భక్తులు పాదయాత్రలో పాల్గొంటారని, రాయికల్ మండలం నుండి పాద యాత్ర ప్రారంభించిన భక్తులు,తమ ఆధ్యాత్మిక విశ్వాసం మరియు భక్తి కోసం ఈ యాత్రను అంకితభావంతో చేస్తున్నామని తెలిపారు.

# జమ్మికుంట వాసికి డాక్టరేట్






అందజేసిన జవహర్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం
“నువ్వులలో జన్యుపరమైన అంచనా” అనే అంశంపై పీహెచ్ డీ
యువకుడు రంజిత్ కు అభినందనల వెల్లువ
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణానికి చెందిన గంగిశెట్టి రంజిత్ కుమార్‌కు మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్ జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. దిగువ మధ్య తరగతి చిరు వ్యాపారి కుటుంబానికి చెందిన%జూ%రంజిత్ కుమార్..”నువ్వులలో జన్యుపరమైన అంచనా” అనే అంశంపై పీహెచ్‌డీ చేశారు. మట్టిలో మాణిక్యం రంజిత్ గంగిశెట్టి స్వరూపరాణి – రవీందర్..దంపతుల మూడో సంతానం రంజిత్ కుమార్.. చిన్నప్పటి నుంచి చదువుల్లో రాణిస్తున్నారు. పిల్లల చదువు నిమిత్తం తల్లిదండ్రులు స్వరూపారాణి రవీందర్.. తమ సొంతూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలకేంద్రం నుంచి జమ్మికుంట పట్టణానికి తమ నివాసాన్ని మార్చుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చిన్ననాటి నుంచి గమనించిన రంజిత్.. ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై లెక్చరర్‌గా ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం శ్రీకృష్ణదేవరాయల ఉద్యాన వన కాలేజీలో ఉద్యోగం చేస్తున్నారు. తాజాగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. తమ కుమారుడు డాక్టరేట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.మొగుళ్లపల్లి, జమ్మికుంట లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన రంజిత్.. ఇంటర్..వరంగల్ లో, డిగ్రీ.. హైదారాబాద్ లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ, పీజీ..పశ్చిమ బెంగాల్ లోని విశ్వభారతి విశ్వ విద్యాలయంలో కంప్లీట్ చేశారు. పీ హెచ్ డీ ని..జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయంలో..‘డార్క్ బ్రౌన్ సెసామె జెనెటిక్ అసెస్‌మెంట్’ అనే అంశంపై ప్రొఫెసర్ రజని బిసెన్ మార్గదర్శనంలో రంజిత్ కుమార్ తన రీసెర్చ్ కొనసాగించారు. ఇటీవల జరిగిన స్నాతకోత్సవంలో జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయంలో వర్సిటీ వైస్ చాన్సలర్(వీసీ) ప్రొఫెసర్ పీ కే మిశ్రా డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ ను తోటి స్నేహితులు, విద్యార్థులు, బంధు మిత్రులు, మొగుళ్లపల్లి గ్రామస్తులు, జమ్మికుంట పట్టణవాసులు అభినందిస్తున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన ఉన్నత విద్యావంతుడైన రంజిత్ భవిష్యత్‌లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన లంబాడి బిడ్డల మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి





లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ డిమాండ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

ఇద్దరు గిరిజన పిల్లలు పాలురి దుర్మరణం చెందడంపై ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ రాష్ట్ర సభ్యులు ఎం. నాయక్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలానికి చెందిన నేనావత్ సక్రు నాయక్ కుమారులు 14 సంవత్సరాల సాయి నాయక్ మరియు 12 సంవత్సరాల సాకేత్ నాయక్ శనివారంనాడు మేకలను ఇంటికి కొట్టుకొని వస్తుండగా, రోడ్డు పక్కన ఉన్న ప్రమాదకరమైన గుంతలో పడి చనిపోగా, ఈ ఘటన జరిగింది.ఈ గుంతను పూడ్చమని వేముల గ్రామానికి చెందిన కావలి దేవి రెడ్డి, ఆనంద్ రెడ్డి, రవీందర్ రెడ్డి లను గ్రామ ప్రజలు ఎన్నిసార్లు హెచ్చరించినా పట్టించుకోలేదని వారు చెప్పారు. ఈ సంఘటనపై రాంబల్ నాయక్ లంబాడి కుటుంబానికి న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించి గిరిజన బిడ్డల మరణానికి కారకులైనందుకు సంబంధించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు 304/పార్ట్ 2 కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే, మరణించిన పిల్లల కుటుంబానికి ఒక్కొక్కరికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారికి ఇందిరమ్మ గృహం ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా, ఏమైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పోలీసులు నేరుగారికి కేసును తప్పించి తీరితే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబల్ నాయక్ సహా అనేక జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ధమ్మ దీక్షోత్సవ వేడుకలలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ. ఎం సి కోటిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్:
అక్టోబర్: 14 నాగార్జునసాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంనంది కొండ మున్సిపాలిటీబుద్ధ వనం నందుతెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ధమ్మ విజయం(ధమ్మ దిక్షోత్సవ)వేడుకలలోతెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ధమ్మ విజయం వేడుకల సందర్భంగామొదటగా బుద్ధుని పాదాల వద్ద పూల మాలలతో నివాళులు అర్పించారు.దమ్మ దీక్షోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్,శివా నాగిరెడ్డి, టూరిజం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ ,సామాజిక సమస్యలపై నిరంతరం శాసనమండలిలో ప్రస్తావించేందుకు కృషి

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ఉపాధ్యాయ, విద్యారంగ ,సామాజిక సమస్యలపై నిరంతరం శాసనమండలిలో ప్రస్తావించేందుకు కృషి చేస్తానని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం సోమవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి నల్లగొండ ఃఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ గత ఎమ్మెల్సీగా పనిచేసిన పీరియడ్లో సామాజిక స్పృహ గల సంఘం గా యుటిఎఫ్ తో కలిసి నల్లగొండ జిల్లాలో యురేనియం తవ్వకాల గూర్చి శాసనమండలలో ప్రస్తావించానని ,పాఠశాలల్లో పరిశుభ్రత నిర్వహణకుపారిశుధ్య కార్మికుల కోసం పదేపదే ప్రస్తావించడం వలన వారి నియామకం జరిగిందని, శాసనమండలిలో క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తున్నానని ,అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక తరగతులు ప్రవేశపెట్టే విధానాన్ని కౌన్సిల్లో వ్యతిరేకించానని తెలిపారు .ఉపాధ్యాయ ఉద్యమం బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని ,ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ,రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి లో 30% పెరుగుదల లో తన కృషి ఉందని చెప్పారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే అమలుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్, ఎన్ నాగేశ్వరరావు, వీ రమేష్ ,సిహెచ్ రమేష్ ,డీ లాలు, కే పాండురంగ చారి , ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య, సభ్యులు టిఏ జనార్దన్ రావు ,ఆర్ శ్రీను, చందా శ్రీనివాసరావు, ఆర్ శ్రీనయ్య, శోభ, పి అభినవ్, బి ఆనంద్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఉద్యమకారుల ఫోరం

# ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్

వలిగొండ అక్టోబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ . రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య.ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు.మాట్లాడుతూ ఉద్యమకారుల హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు నోముల,శంకర్,. చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్.గంగ దారి సత్తయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి.మల్లం వెంకటేశం.. శ్రీనివాసచారి, ఏ స్వామి, గంధమల గోపాలు కదిరేని .స్వామి.. మంటి లింగయ్య. బాబు.తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పదవ తరగతి మిత్రులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం యాదగిరి 32 సంవత్సరాల వయసు అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న 2007-2008 పదవ తరగతి తన చిన్ననాటి మిత్రులు బ్రతికి ఉన్నప్పుడే కాదు ఆ కుటుంబానికి దూరమైనప్పుడు కూడా తోడుగా ఉండాలని మంచి మనసుతో ఆలోచించి వారి కుటుంబానికి,16000/వి వేల రూపాయలు ఆర్థిక సహాయంతో...పాటు మనోధైర్యాన్ని కల్పించారు.ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కులకచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి మిత్రులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ముందుకు సాగాలని తెలిపారు.మానవత్వం చాటుకొన్న బాల్య మిత్రులు రాజేందర్,శివని మల్లేష్,దోరెపల్లి శ్రీనివాస్,కోడిగ మల్లేష్,తిరుపతి,ఊరడి పుల్లయ్య,తదితరులు ఉన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడమేప్రభుత్వ లక్ష్యం.

సీఎం కప్ టార్చ్ రిలే క్రీడా ర్యాలీకి ఘన స్వాగతం పలికిన క్రీడాకారులు..
ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో సోమవారం రోజున సీఎం కప్ టార్చ్ రిలే క్రీడా జ్యోతి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం శాస్త్రి నగర్ నుండి జూనియర్ కాలేజీ వరకు ర్యాలీలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ వద్ద ఎమ్మెల్యే కి క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడి నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు క్రీడలను విస్మరించి పాలన కొనసాగించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహజంగా వాలీబాల్ క్రీడాకారుడు కాబట్టి క్రీడలను ప్రోత్సహించి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పంతో క్రీడలకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రతి మండల జిల్లా హెడ్ క్వార్టర్స్ లలో కబడ్డీ వాలీబాల్ కోకో ఇతరత్రా క్రీడలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర క్రీడా శాఖ మంత్రితో చర్చించి ఒలంపిక్ క్రీడలను తెలంగాణ ప్రాంతంలో నిర్వహించాలని ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని వివరించారని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతోనే క్రికెటర్ క్రీడాకారుడు సిరాజ్ జానీ, నికిత్ జరిన్, లకు డిఎస్పి ఉద్యోగాలు ఇచ్చి ప్రోత్సహించారని అలాగే వరంగల్ క్రీడాకారుడికి కోటి రూపాయల నగదును అందించి వరంగల్ నడిబొడ్డులో ఆరు వందల గజాల స్థలాన్ని కేటాయించి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలపై ప్రత్యేక మక్కువ చూపిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో అలాగే జిల్లా కేంద్రంలో కోచింగ్ జిమ్ము సెంటర్ లను నెలకొల్పే సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. సీనియర్ క్రీడాకారులు నూతనంగా క్రీడారంగంలోకి ప్రవేశిస్తున్న క్రీడకాలను ప్రోత్సహించి వాళ్లను క్రీడారంగంలో రాణించే విధంగా సహకారం అందించాలని అన్నారు. సుల్తానాబాద్ లో కేలో ఇండియా కోచింగ్ సెంటర్ ను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు అనంతరం క్రీడారంగంలో రాణించిన క్రీడాకారులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మరియు సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు మరియు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ మరియు డివైస్ ఓ సురేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపల ప్రకాష్ రావు. అంతటి అన్నయ్య గౌడ్. సాయిరి మహేందర్. వేగోళం అబ్బాయి గౌడ్. చిలుక సతీష్.స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్. తోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడకు పాదయాత్ర చేస్తున్న భక్తులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



దుర్గామాత నవరాత్రులు పూర్తిచేసుకుని స్థానిక కొత్తపల్లి లో ఉన్నటువంటి యువశక్తి యూత్ వారు 11 సంవత్సరాలుగా దుర్గ మాత ఉత్సవాలు జరుపుతున్నారు. దుర్గామాత మాలధారణ వేసిన భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు. యువశక్తి యూత్ ఆధ్వర్యంలో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ అధ్యక్షులు మారుతి రెడ్డి సభ్యులు ప్రశాంత్ మహేష్ కాలినడకన జమ్మికుంట కొత్తపల్లి నుండి విజయవాడకి వరకు కాలి నడకన వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మాల విరామన చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు స్థానికులు పాల్గొని వారికి వీడుకోలు పలికారు.

# తాళ్లూరు గ్రామం నుండి మొట్టమొదటి ఎంబీబీఎస్ సీటు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



కల్లూరు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్రి కృష్ణయ్య నాగరజని దంపతుల పెద్ద కుమారుడైన మద్రి వెంకట సాయి జగదీశ్వర్ ఈ సంవత్సరం జరిగిన నీట్ లో ఉత్తమ ర్యాంకును సాధించి భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రవేశం పొందాడు తాళ్లూరు గ్రామం నుండి మొట్టమొదటగా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ పొందినందుకు వీరి బంధువులు స్నేహితులు అభినందనలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా మధిర లోనీ లడక్ బజార్ లో నివాసం ఉంటున్న వీరినీ.. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు అమ్మవారి సన్నిధి యందు జగదీశ్వర్ ని ఘనంగా సన్మానించారు.పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని చైర్పర్సన్ కోరారు. కొసమెరుపు ఏమిటంటే జగదీశ్వర్ నాన్నగారైన మద్రి కృష్ణయ్య కూడా ఈ గ్రామం నుండి మొట్టమొదటగా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన . మొదటి ప్రభుత్వ ఉద్యోగిగా నిలవడం ఈ సందర్భంగా విశేషం..

# విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి సిగ్గుచేటు

తక్షణమే పెండింగ్ ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి
కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షోభంలో విద్యారంగం
ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



విద్యారంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సిగ్గుచేటని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు విసిగి పోయిన విద్యాసంస్థలు బంద్ బాట చేపట్టడం చూస్తుంటే ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అసలు విద్యారంగం పట్ల విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉందా అని అన్నారు తక్షణమే భేషరతుగా ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేసి యాజమాన్యాలను ఆదుకోవాలని గాడి తప్పిన విద్యా వ్యవస్థను వృద్ధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న వ్యతిరేక స్వభావం స్పష్టంగా కనిపిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారంలో లేనప్పుడు ఒకలా అధికారం వచ్చాక మరోలా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఉందని తక్షణమే తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని హెచ్చరించారు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా స్కూటీలు ల్యాప్ టాప్ లు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ కనీసం చదువుకోవడానికి చదువు చెప్తున్న కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులను అప్పులు తీసుకువచ్చి ఇబ్బందులకు గురవుతున్న ప్రైవేటు జూనియర్ డిగ్రీ కాలేజ్ యాజమాన్యాలను బతికించాలని డిమాండ్ చేశారు.

# జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక

# సదస్సు లో ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక అక్టోబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి






అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలో పాస్టర్ దైవప్రసాద్ మందిరములో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించటం జరిగింది.ఈ సమావేశంలో ఆదివాసీ సేవకులు వారు సేవ చేస్తున ప్రాంతంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించే కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న ఆదివాసీ పాస్టర్స్ పూర్తి స్థాయిలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో ప్రధాన ప్రసంగీకులు టి.పి జాషువా ప్రసంగించి.ఆదివాసీ పాస్టర్స్ అభ్యున్నతికి సహకారం అందించాలని అభ్యర్థిస్తూ ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించారు.ఈ సమావేశంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.ఆదివాసీ సేవకులు చేస్తున్న సేవలకు గుర్తింపు తెచ్చే విధంగా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు కె.నిరీక్షణరావు,జాతీయ ఉపాధ్యక్షులు జి.ఫిలిప్పు జాతీయ కార్యదర్శి మడివి ఎలీషా జాతీయ కోశాధికారి చింత.సామ్యూల్ రాజు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోండ్రు శ్యామ్ బాబు రాష్ట్ర కోశాధికారి కంగాల పౌలు భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు వాసం పౌలు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తాటి.మూడీ,హైకోర్టు లాయర్ పెనుబెల్లి.రమేష్,సోడెం.వెంకట్,పాయం.స్టెవెన్ దొర,సున్నం సీయోను కుమార్,బండారి జాన్,గడ్డం రాజారత్నం,మడివి జోషఫ్,కోర్స డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ లో స్థానికులకు ఉపాధి లభించేలా చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్
ప్రజా గొంతుగా పెద్దపల్లి ప్రతినిధి :





ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులలో మనకు నైపుణ్యాలు ఉంటేనే మంచి ఉపాధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని సింగరేణి ఆర్జి 1 ఆధ్వర్యంలో నిర్వహించిన యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,యువతకు నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రామగుండంలో ఏర్పాటు చేశామని అన్నారు. రామగుండంలో ఏర్పాటుచేసిన నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఎల్%డ%టీ, ఐసిఐసి వంటి ప్రముఖ సంస్థల సహకారంతో యువతకు మార్కెట్ లో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.యువత నైపుణ్యాలు నేర్చుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. వచ్చే రెండు నెలలు అగ్ని వీర్ నోటిఫికేషన్లు కూడా వస్తాయని, ఇందులో పాల్గొనాలి అనుకున్న యువకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.యువత దగ్గర మంచి నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని, మార్కెట్ లో మనకు మంచి డిమాండ్ ఉంటుందని, నైపుణ్యాలను మనం ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోవాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,జీఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో 150 మంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతకు ఉపాధి కల్పన పై ప్రత్యేక శ్రద్ధ వహించామని అన్నారు.60 వేల మంది పైగా యువతకు ప్రభుత్వం ఉద్యోగాల నియామక పత్రాలు అందించిందని, లక్షల మందికి పైగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించామని అన్నారు. గతంలోని పేపర్ లీకేజీ సమస్యలను పరిష్కరించి పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉపాధి అందించేందుకు గల అన్ని ప్రయత్నాలు చేస్తామని అన్నారు. గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు కూడా నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉపాధి లేకుండా ఉన్నారని, వీరికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వ తరపున చర్యలు చేపట్టామని అన్నారు.యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ సైతం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జీఎం ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో రామగుండంలో ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.రామగుండం ప్రాంతంలో ఉన్న ఎన్టిపిసి, సింగరేణి, మెడికల్ కాలేజ్, ఆర్.ఎఫ్.సి.ఎల్ లో స్థానికులకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్జ . జి.1 జి యం.లలిత్ కుమార్, రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం .రమేష్, ఆర్జి 1 సి.ఎం.ఓ.ఏ.ఐ. అధ్యక్షులు బి మల్లేశం, ఎస్.ఈ.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు డి అనిత లలిత్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యావిధానాన్ని అమలు చేయాలి : తపస్



మెదక్. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 14:

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యాలయంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని, నూతన విద్యా విధానం వలన కళలకు చేతివృత్తులకు ప్రాధాన్యత నిస్తుందని, అనుభవ పూర్వక అభ్యాసనం, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన పెరుగుతుందని, మాతృభాషకు ప్రాంతీయ భాషలకు నూతన విద్యా విధానం ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, సిద్ధిరాములు, నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, సంతోష్,మహేష్, లక్ష్మీనారాయణ,సతీష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







మధిర పట్టణ కేంద్రంలో గల కెవిఆర్ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అరుణ కుమారి ల పెళ్లిరోజు సందర్భంగా వారిని ఘనంగా వ కెవిఆర్ హాస్పిటల్ నందు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎరుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, కొమ్ము శ్రీనివాసరావు, కోట జయరాజు రుద్రపోగు శ్రీనివాసరావు( టీచర్ ) మండల కాంగ్రెస్ నాయకులు చింతరాల శ్రీనివాసరావు కనకం ముత్తయ్య గుండ్ల రత్నబాబు మాగీ ముఖేష్( రిపోర్టర్) నారపోగు సైదులు( రిపోర్టర్), ఇరుగు పుల్లారావు( రిపోర్టర్)బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్ వేల్పుల పవన్ కళ్యాణ్( రిపోర్టర్) మోహన్, తదితరులు పాల్గొని కోటా రాంబాబు అరుణ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పులే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి





ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 14

మహమ్మదాబాద్:14-10-2024 సోమవారం నాడు వరంగల్ జిల్లా దేశాయ్ పేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పులే విగ్రహా ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బిసి విద్యార్థి సంఘా జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ అధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి లు మోహన్. వేణు. బీజేపి మండల అధ్యక్షుడు కురువ కృష్ణ బీసీ సంఘా రాష్ట్ర నాయకులు దోమ వెంకటయ్య. గుల్ల శ్రీనివాస్. పత్తి గోపాల్. రాజకుమార్. కుడుముల రాజు. హరి ప్రసాద్. చందు. రాజు. రామకృష్ణ. దస్తగిరి.తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతలు స్వీకరించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్

నస్పూర్, అక్టోబర్ 14, (ప్రజా గొంతుక):



శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సోమవారం నూతన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ గా జక్కారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహించిన మురళీమోహన్ బదిలీపై భూపాలపల్లి ఏరియా కు వెళ్లారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇద్దరు సెక్యూరిటీ ఆఫీసర్లను పర్మనెంట్,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఘనంగా సన్మానించారు.అనంతరం నూతన సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ గార్డుల పాత్ర కీలకమైనదని,సింగరేణి ఆస్తుల రక్షణే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ లు పోగుల స్వామి, రామిరెడ్డి,జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య,జమ్మేదార్ లు కనకయ్య,రామ్ చందర్,నాగ మల్లేష్,కళ్యాణ్,గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,ఫిట్ సెక్రటరీ ఆడెపు మల్లికార్జున్, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



బిజెపి నాయకుడు గట్టు రాకేష్ గౌడ్ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

హిందూ దేవాలయాల పై మరియు దేవతా విగ్రహ మూర్తులపై దాడి అమానుషం. సికింద్రాబాద్ లో జరిగిన ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేసిన దుండగులను చట్టరీత్యా కటినంగా శిక్షించాలని జమ్మికుంట పట్టణ 29 వ వార్డు భారతీయ జనతా పార్టీ నాయకులు గట్టు రాకేష్ గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది. ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా ప్రతి ఒక్క హిందూ దేవాలయంలో ప్రభుత్వం వెంటనే సీసీ టీవీ కెమెరా లుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

# రామాజీపేటలో ఆనందోత్సవంగా పూల పండగ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్ అనిల్ కుమార్



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో బతుకమ్మ సంబరాలు సోమవారం నాడు జరిగాయి వాడవాడలో బతుకమ్మ పాటలు మార్మోగాయి సద్దుల సంబరాల్లో భాగంగా మహిళలు తీరొక్క పూలతో ఉదయాన్నే బతుకమ్మను పేర్చారు సాయంత్రం అందరూ ఒకచోటకి చేరి ఆడి పాడారు అనంతరం గ్రామ పెద్ద చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ మల్లేడు రావమ్మ గౌరమ్మ అంటూ వీడ్కోలు పలికారు

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు గుదిబండగా మారిన ఫీజు రియంబర్స్ మెంట్

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ పరిధిలోని స్థానిక ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడంలో ఏకకాలంలో స్పందించకపోవడంతో కళాశాలల యజమాన్యానికి బకాయిలు చెల్లించుటలో ప్రభుత్వం సత్వర న్యాయం చేకూర్చాలని కోరుతూ 15.10. 2024 మంగళవారం రోజున శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుటకు సన్నద్ధం కావడం జరిగింది. శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుటకు స్థానిక ఎమ్మార్వో ,ఆర్డీవో, సిఐ లకు కళాశాలల యజమాన్యం వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఇట్టి శాంతియుత ర్యాలీలో కళాశాలల యజమాన్యం అధ్యాపకులు స్థానిక సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల కారస్పాండెంట్ బి సుభాష్ రెడ్డి మరియు మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి మహేందర్రెడ్డి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నిరుపయోగంగా తిమ్మంపేట ఎత్తిపోతల పథకం

ఆయకట్టు రైతుల పొలాలకు అందని సా  గునీరు
ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బృందం
ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందించాలి
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

ప్రజా గొంతుక అక్టోబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో తిమ్మంపేట పంచాయతీ పరిధిలో గల తిమ్మంపేట గ్రామంలో ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బృందం.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ మాట్లాడుతూ.మండల పరిధిలో తిమ్మంపేట గ్రామంలో పాములేరు వాగు పై నిర్మించిన ఎత్తిపోతల పథకం నిర్మాణం.నిరుపయోగంగా ఉన్నదని ముందస్తు అంచనా ప్రాణాలిక లేకుండా 9 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం కాంట్రాక్ట్ నాణ్యత లేకుండా నిర్మించారని ఆరోపించారు.ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 1000 ఎకరాలు ఆయకట్టు స్థిరకరణ తో తిమ్మంపేట పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రారంభించిన ఎత్తిపోతల పథకం.అధికారుల పర్యవేక్షణ కరువై గుత్తేదారు ఇష్టరాజ్యంగా నాణ్యతగా పనులు చేయకపోవడం నిర్మాణం పూర్తయిన ఏళ్ల గడుస్తున్నా ఇంకా ప్రారంభించక పోవడానికి కారణాలు పరిశీలించి ఆయకట్టు రైతులకు సాగునీరు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో 2016-17 సంవత్సరములో టి ఎస్ పి నిధుల ద్వారా తిమ్మంపేట గ్రామంలో ఎత్తిపోతకల పథకాన్ని,పాములేరు వాగు లో అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 365,తేదీ 28-03-2016 ద్వారా ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరిగిందనీ.ఈ తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని 894.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినారు.ఈ తిమ్మంపేట ఎత్తిపోతల పథకం క్రింద దాదాపు 222 మంది ఆయకట్టు రైతుల కు గను దాదాపుగా 894.00 ఎకరాల విస్తీర్ణంలో నీటిపారుదల కు ఉపయోగపడాలని నిర్మించడం జరిగింది.ఈ ఎత్తిపోతలు పథకాన్ని నిర్మించి నేటికీ తొమ్మిది సంవత్సరాలు గడిచిపోతున్న ప్రారంభానికి నోచుకోవటం లేదంటే ఈ ఎత్తిపోతల పథకం ఎంత అక్రమాలకు గురయిందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని.దీని నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని పరిశీలనాలో బయపడ్డాయని,అసలు ఈ ఎత్తిపోతల పథకం నడవడానికి,నీటి నిల్వ చేయుటకు సంబంధించిన ఏర్పాటు చెయ్యకపోవడంతో రైతుల నుండి అనేక విమర్శలు వెల్లువెత్తాయి.పంపు హౌస్ లోకి నీళ్లు వెళ్ళుట కొరకు వాగు లో నిర్మించిన ఒక పాయింట్ ప్రస్తుతం ఆ నీటి ద్వారం ఇసుక మేటలతో కురుకొని నీళ్లు ఆ మార్గం గుండా పోవడానికి సాధ్యపడనంత ఇబ్బందిగా కురుకోనీ ఉన్నదని మండిపడ్డారు.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతులకు పూర్తిగా సాగునీరు అందించాలంటే పాములేరు వాగుపై స్థిరంగా నీరు నిల్వ ఉంచుట కొరకు తగిన ప్రత్యన్మాయం కరకట్ట నిర్మించవలసి వాగులో ప్రత్యన్మాయం కరకట్ట లేకపోవడమే దీనికి కారణమని మండిపడ్డారు.రైతుల వ్యవసాయం కోసం రైతుల పొలాలలో సాగునీరు అందించుట కొరకు నిర్మించినప్పటికీని నిరుపయోగంగా వుండి దేనికి ఉపయోగపడకుండా ఉండడంతో ఈ ఎత్తిపోతల పథకం కేవలం కాంట్రాక్టర్ జేబులు నింపుకోవడానికి తప్ప రైతులకు ఉపయోగపడినది ఏదీ లేదని విమర్శించారు.ఆ మోటార్లు ఆన్ చేయాలన్న అక్కడ నీళ్లు లేవు.కావున  సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆ యొక్క ఎత్తిపోతల పథకానికి నీటినీ నిలువ చేసే మార్గాన్ని అన్వేషించి నీరు నిల్వ ఉండేటట్లు ఏర్పాటు చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ యొక్క ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి,ఆయకట్టుబీ రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారులు చెయ్యని పక్షంలో ఆయకట్టు రైతుల పక్షాన నిలబడి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలలా కార్యదర్శి కోర్సా రామకృష్ణ కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్, సిపికి వినతి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీస్ స్టేషన్లో పెట్టిన అక్రమ కేసును తొలగించి, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మరియు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతిలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. కేసుకు సంబంధించిన వివరాలను కలెక్టర్, సిపి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదు. ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చట్ల శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్, నరేష్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి జర్నలిస్టులు, ప్రసాద్, అంజయ్య, శంకర్ రెడ్డి, రవీందర్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుగుట్ట బాలాజీ దేవస్థాన వ్యవస్థాపక పూజారికి తుది వీడ్కోలు

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా కామారెడ్డి మండల్ మాచారెడ్డి



ఈరోజు ఎదురుగుట్ట బాలాజీ దేవస్థాన వ్యవస్థాపక పూజారి అయినా ధరవత్ రాజ్య గారు మరణించడం జరిగింది. 1993-94 వ సంవత్సరంలో దారావత్ రాజ్య కొన్నరోజులుగా అనారోగ్యంతో ఉండగా ఒకరోజు సాక్షాత్తు ఏడుకొండలు వెంకటేశ్వర స్వామి కలలో వచ్చి నన్ను ఎదుగుట్ట మీద ప్రతిష్టించు అని ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి అని చెప్పడం జరిగింది.  అయినా దారావత్ రాజ్య నమ్మలేదు, మళ్ళీ కొన్ని రోజులకు యధావిధిగా వెంకటేశ్వర స్వామి వచ్చి నన్ను ప్రతిష్టించు అని చెప్పిన వినలేదు తరువాత కొన్ని రోజులకు దారావత్ రాజ్యవి రెండు కళ్లు(చూపు) కనబడకుండా పోయాయి అయితే అప్పుడు, అతను అలోచించి సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి చెప్పిన  మాటలు గుర్తుకొచ్చి వెంకటేశ్వర స్వామిని ప్రతిష్టించడం జరిగింది, వెంకటేశ్వర స్వామిని ప్రతిష్టించిన తరువాత అయన ఆరోగ్యం మెరుపడి పోయిన రెండు కళ్ళ చూపు కూడా వచ్చింది. ఎదురు గుట్ట బాలాజీ దేవుడు వెలిసినప్పుడు  తెలంగాణ నలుమూలల నుంచి దాదాపు పది సంవత్సరాల వరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దేవుని దర్శనం చేసుకోవడం జరిగింది.మా ఉమ్మడి బంజేపల్లి మరియు సోమారంపేట్ గ్రామాలను తెలంగాణ చిత్రపటంలో పేరు నిలిపిన మహా నేత మహానుభావుడు

# ధాన్యం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

/బూర్గు కృష్ణారెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సీసీఐ పత్తి కేంద్రం,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు చౌటుప్పల్ మండలంలో గుర్తించిన ప్రాంతాలలో వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలోన రైతాంగం ఆరు కాలాలు కష్టపడి పండించిన పత్తి, వరి ధాన్యం పంటలు చేతికి అందినా నేటికీ సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల రైతాంగం నష్టపోతున్నారు.ప్రైవేటు దళారుల తో పత్తి క్వింటాలు 5500 నుండి 6000 వరకు కొనుగోలు చేస్తున్నారు. వరి ధాన్యం క్వింటాలు 1900 రూపాయలు వరకు కొనుగోలు చేయడం జరుగుతుంది.సిసిఐ పత్తి క్వింటాలు 7500 రూపాయలు ఉండగా ఒక క్వింటాల్ పత్తికి 1500 రూపాయలు నష్టపోతున్నారు వరి ధాన్యం ఒక క్వింటాల్ ధర 2300 రూపాయలు ఉండగా క్వింటాల్కు రైతు 400 రూపాయలు నష్టపోవడం జరుగుతుంది. మధ్య దళారులతో రైతాంగం లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు.కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర ఇచ్చి రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఛీర్క సంజీవరెడ్డి,ఎండి పాషా,మాజీ ఎంపీటీసీ సిహెచ్ వెంకటేశం, చప్పిడి లక్ష్మారెడ్డి కొండే శ్రీశైలం , ఆకుల ధర్మయ్య ,చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి ,జి లక్ష్మారెడ్డి ,జక్కడి గోపాల్ రెడ్డి, జి పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# నల్ల నీళ్లలో మురుగునీరు సప్లై పై మున్సిపల్ కార్పొరేషన్ ముందు "సిపిఎం ధర్నా"

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు
వరంగల్, అక్టోబర్ 14 (ప్రజా గొంతుక):




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఆవరణ ముందు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో మురుగునీటి బాటిళ్ల తో నిరసన ధర్నాను నిర్వహించడం జరిగింది. 29వ డివిజన్ లో రామన్నపేట ప్రాంతంలో వారం రోజుల పాటు నల్లాలో మురుగునీటి సప్లై జరుగుతున్న పాలకులు పట్టించుకోకపోవడాన్ని. నిరసిస్తూ.. సిపిఎం రామన్నపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వారి ఇళ్లల్లో వచ్చిన మురుగునీటిని బాటిళ్లలో నింపుకొని కార్పొరేషన్ ముందు కు వచ్చి సిపిఎం కార్యకర్తలు నాయకులు నిరసన ధర్నాను నిర్వహించడం జరిగింది. సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మురికి నీరుని అరికట్టాలని మంచినీరును సప్లై చేయాలి మంచినీరు సప్లై చేయడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి. మేయర్ నిర్లక్ష్య వైఖరి నశించాలి. ఈ నిర్లక్ష్యానికి కారకులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి నినాదాలు చేస్తూ.. ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆరూరి కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో  సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. 29వ డివిజన్ లో రామన్నపేట పాపయ్యపేట రఘునాథ్ నగర్ వైఎస్ నగర్లలో వారం రోజులుగా నల్లా నీళ్లలో పసుపుపచ్చ రంగుతో మురికి నీరు రావడం దుర్భందం రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. విశ్వ జ్వరాల బారినబడి ఆ నీళ్లు త్రాగడానికి ఇబ్బంది పడ్డారు. పండగ సమయంలో సైతం ఇట్లాంటి పరిస్థితి ఎదురు కావటం ప్రజలు ఎన్ని అవస్థలు పడిన నగర మేయర్ అయినటువంటి గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ డివిజన్లో పండగ వేల ఇలాంటి పరిస్థితి ఉంది ఇది వారి పరిపాలనకు నిదర్శనం అని ప్రజలు అంటున్నారు. ఎంత నిర్లక్ష్యం కూడా తేలిపోయిందని కాబట్టి అధికారులు కూడా ఇట్లాంటి ఒక నిర్లక్ష్యం వైఖరితో ఉన్నారు మంచినీటి సమస్య పరిష్కరించాలని సంవత్సరాల తరబడి విన్నవించుకున్న ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయడం లేదు. స్థానికంగా ఉన్న పాడైపోయిన బోరింగ్లను బాగు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న కనీస స్పందన కరువైందని ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన వీటి సమస్యలు పరిష్కరించడం లేదు కనుకనే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ముందు సోమవారం నిరసన ధర్నాను చేపట్టడం జరిగిందని తక్షణమే పాలకులు ఈ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో మిగతా అన్ని సమస్యలు కలుపుకొని మరి ఉద్యమాన్ని మరింత ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ కు అందజేయగా కమిషనర్ తక్షణమే స్పందించి తగిన ఎంక్వాయిరీ కి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భారతపు వీరస్వామి, రంగరాజు విజయ, చెవుల శ్రీనివాసు, నల్ల రేణుక, అరూరి కోమల, కందుకూరు రమేష్, దామర శ్రీనివాస్, కొమ్మర లక్ష్మణ్, దరిపెల్లి కుమారస్వామి, మాదాసు వీరస్వామి, దాసరోజు చరమందచారి వీరస్వామి, నరేందర్, సంపద చంద్రమౌళి, జుబేదా, కోమల తదితరులు పాల్గొన్నారు.

## డి పి ఆర్ ఓ ని కలిసిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు

## మొహమ్మద్.షానూర్ బాబా



భువనగిరి అక్టోబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఉప్పెలి అరుంధతి ని సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు..

## కుటుంబ కలహాలతో చెరువులో పడి వ్యక్తి ఆత్మహత్య.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 14:

దసరా పండగ రోజు ఇంట్లో గొడవపడి ఓ వ్యక్తి చెరువులో శివమై కనిపించడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి దసరా పండగ రోజు ఇంట్లో గొడవపడి బయటకు వెళ్లడు.ఎక్కడ వెతికిన అతని ఆచూకీ లభించలేదు. సోమవారం గ్రామ శివారులోని చెరువులో మృతదేహం కనిపించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి మహిళలు తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా ముస్తాబై తంగేడు గునుగు చామంతి గుమ్మడి పువ్వులు ఈ కాలం పూసే తీరొక్క పూలతో పేర్చి గౌరమ్మను అలంకరించి బొడ్డెమ్మలను డిజె చప్పుడుతో శ్రీ దుర్గా దేవి సేవాసమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ బొమ్మ నుండి చెరువు వరకు శోభయాత్రగా బతుకమ్మ బతుకమ్మ అనే పాటలతో చేరి బతుకమ్మను నీళ్లలో వదిలారు రామాజీపేట మహిళలు వండిన సంఖ్యలో పాల్గొని ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది

## వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా. మల్లు రవి

## వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక




ప్రధాన మంత్రి భీమా యోజన అమలు పై బ్యాంకర్ల నిర్లక్ష్యం నిరుపేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పాలసీల పై ప్రజలకు అవగాహన కల్పించి భీమా చేయించండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది – వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా. మల్లు రవిలి పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టీ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశసమావేశం నిర్వహించగా డా. మల్లు రవి అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధనపైసమీక్షనిర్వహించారు. ఒక్కో బ్యాంకు కు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష్య రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ వస్తుందన్నారు. అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ. 300/– చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. ముద్ర రుణాలు, టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌన్డింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు పై కలక్టర్ కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు. సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు , వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్భగీరథ,పౌరసరఫరాలశాఖ,పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు.అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు. బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్ సిగ్నల్ కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్ల కు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు.అక్టోబర్ 22 న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు వర్క్ షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి, డి.అర్డీఏ పి.డి. ఉమాదేవి, జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే , బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి

# అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా ప్రజా గొంతుక**

వనపర్తి పట్టణం పాత బజార్ కు చెందిన మహమ్మద్ బురానుద్దీన్ గతకొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన చికిత్స కోసం తమకు ఆర్థికపరమైన సహకారం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాధితుడికి ప్రభుత్వం తరఫున రూ. 2లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి ని మంజూరు చేయించారుఈ సందర్భంగా సోమవారం ఎల్ వో సి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి రహీం సమక్షంలో బాధితుడు బురానుద్దీన్ కు అందజేశారు. ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబాన్ని ఆపదలో ఆదుకున్నందున కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు

## లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు

## లర్పించిన ఆకుల ఇంద్రసేనారెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం స్వాముల వారి లింగోటం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వర్కలా లక్ష్మయ్య (ఎల్బర్ లక్ష్మయ్య ) సోమవారం ఉదయం పరమపదించారు, అయన మృతదేహనికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,గుండు మల్లయ్య ,జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ, కుర్నాల వెంకటేశం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నిమ్మల నాగరాజు,బోడిగే ఆనంద్ గౌడ్,కుర్నాల రవీందర్, రాచకొండ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళా మృతి.



**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 14:**

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతన్ పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి పాము కాటేయగా మహిళా మృతి చెందింది. గేడి జ్యోతి 28 వయస్సు ఇంటి దగ్గర బర్రెలకు గడ్డి వేసే క్రమంలో గడ్డిలో వున్న నాగుపాము కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి వైద్య నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలో మృతి చెందింది.జ్యోతికి నలుగురు పిల్లలు ఉండగా నెల రోజుల పాప వుంది.దసరా పండగ ఆనందంలో ఉన్న ఆ ఇంట విషాదం ఛాయలు అలుముకున్నాయి.

# రైతులు పంట పొలాలలో విద్యుత్

# కంచలు ఏర్పాటు చెయ్యొద్దు జిల్లా ఎస్పీ

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



వనపర్తి జిల్లాలోని రైతులు తమ వ్యవసాయ పొలాల్లోని పంటలను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసుకున్న కంచెలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రైతులకు సూచించారు. అడవి జంతువుల బారి నుండి పంటలకు రక్షణగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కంచల ద్వారా అమాయకులైన ప్రజలు, పశువులు ప్రమాదం బారిన పడి మృత్యువాతకు గురి అవుతాయన్నారు. విద్యుత్ కంచెలను ఏర్పాటు చేసిన విషయం గుర్తించక రైతులు అమాయక ప్రజలు మృత్యువాతపడడంతో కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో పోలీసు వారి హెచ్చరికను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా రైతులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రమాద హెచ్చరికలను గుర్తించకుండా కేవలం పంటచేళ్ళనురక్షించుకునేందుకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గతంలో కొందరు రైతులు పంట పొలాలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడంతో కొందరు వ్యక్తులు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. కావున రైతులు పంట పొలాలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసుకొని ఇబ్బందులకు గురికావద్దని ఎస్పీ హెచ్చరించారు.

# మేఘన్న అభయస్తం భరోసా మృతురాలి

# కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**



వనపర్తి జిల్లా కేంద్రంలో 1 వ వార్డు లో మరణించిన సౌందర్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 1వ వార్డుకు చెందిన సౌందర్య ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ రఘు యాదవ్ జి సురేష్ కిరణ్ శివకుమార్ నందిమల్ల శివ కళ్యాణ్ ఆర్ టి కిరణ్ నాగమ్మ పల్లి రాములు ఎస్ బాలు మోహన్ రాజ్ భాస్కర్ చింటూ మహేష్ అందరు కలిసి మరణించిన సౌందర్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

# ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఫీజు

# రీయంబర్స్ మెంట్స్ మరియు

# స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట**



:రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి ఎనిమిది వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళెవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని ఈరోజు నుంచి కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ %ఉ% పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.

# జాతీయ పశువ్యాధుల

# నివారణ కార్యక్రమం

**పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి**
**పశు వైద్యాధికారి డాక్టర్ పి రామకృష్ణ**
**ప్రజా గొంతుక అక్టోబర్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతి**




అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల వ్యాప్తంగా జాతీయ పశురోగ నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటువ్యాధి సోకకుండా మంగళవారం నుంచి వ్యాధి నివారణ టీకాలు ములకలపల్లి మండలంలో ఉన్న పశువులకు వేస్తున్నట్లు పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి రామకృష్ణ తెలిపారు.అక్టోబర్ 15 వ తారీకు నుండి నవంబర్ 14 వ తారీకు వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశు వైద్య సిబ్బంది అధ్వర్యంలో పశువులకు టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని పాడి రైతులు వ్యాధి సోకకుండా పశువులకు ముందు గానే టీకాలను వేయించుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.మంగళవారం నాడు నుండి ఉచిత జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఆవులకు మరియు గేదెలకు టీకాలు చేయడం జరుగుతుందని తెలిపారు.సిబ్బంది గ్రామ పంచాయతీల లో అందుబాటులో ఉంటారని ఈ యెక్క కార్యక్రమంలో భాగంగా పశుల చెవులకు పోగులు వేస్తారని, ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వలన సూడిపోవడం ల్ పోవడం,పాలు తగ్గడం అనేది ఉండదు అని వివరించారు.ఇట్టి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని మండల వైద్యాధికారి తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి....

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, అన్నారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ వరకు ఎన్.సి.డి స్క్రీనింగ్ పూర్తి చేసేలా కార్యాచరణ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



డిసెంబర్ వరకు ఎన్.సి.డి స్క్రీనింగ్ పూర్తి చేసేలా కార్యాచరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.సి.డి స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఎన్.సి.డి. స్క్రీనింగ్ ప్రక్రియ సమర్థవంతంగా డిసెంబర్ వరకు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ రూపొందించి రెండు రోజులలో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఆసుపత్రిలో పాలేటివ్ కేర్ సంబంధించి అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకొని వాటిని మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనికీ చేసిన ఎస్పి

## శరత్ చంద్ర పహార్..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ న్ను నల్లగొండ ఎస్పి శరత్ చంద్ర పహార్ సోమవారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో రికార్డను పరిశీలించడంతో పాటు ఆదివారం మండల కేంద్రంలోని ఆదిత్య వైన్స్లో జరిగిన చోరి వివరాలను ఎస్ఐ వేమిరెడ్డి నారాయణ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. పిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడాలని, ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు, 100 కాల్ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని అన్నారు. ఆయన వెంట దేవరకొండ డిఎస్పి గిరిబాబు, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గౌడ్, ఎస్ఐ వేమిరెడ్డి నారాయణరెడ్డి ఉన్నారు.

## ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలి...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**






ధరణి దరఖాస్తులను తహసీల్దారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధరణి దరఖాస్తులు, ఎల్.ఆర్.ఎస్ వంటి పలు అంశాల పై అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, మండలాలలో పెండింగ్ ధరణి దరఖాస్తుల సంఖ్య సింగల్ డిజిట్ దాటకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.ధరణి ద్వారా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులు క్లియర్ చేయాలని పెండింగ్ పెట్టవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఖర్చుల ప్రతిపాదనలు అందజేస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తామని, ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలాల పరిధిలో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, త్వరితగతిన భూ క్రమబద్ధీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య , వి.హనుమ నాయక్, తహసిల్దారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా

# కబడ్డీ టౌర్నమెంట్ విజయవంతం

క్రీడల ద్వారా శరీర ధృడత్వంతో పాటుగా సంపూర్ణ ఆరోగ్యం సొంతం





ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల పరిదిలో వీరపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గత రెండు రోజుల నుండి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. కబడి ఫైనల్ మ్యాచ్ లో షేకిల్ బాబా టీం విజేతగా పొందారు.రెండవ బహుమతిగా రవీందర్ రెడ్డి,టీం నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు క్రీడాకారులు పలువురు మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా,యువతకు ఉపయోగపడే క్రీడలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు.క్రీడాకారులు తమ నైపుణ్యతను చాటుకునే విధంగా క్రీడలపై దృష్టి పెట్టాలని పలువురు తెలిపారు.అలాగే క్రీడల ద్వారా శరీర ధృడత్వంతో పాటుగా సంపూర్ణ ఆరోగ్యం సొంతంచేసుకున్న వారవుతారని వారు సూచించారు.క్రీడలతో సగటు మనిషి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రీడ అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన విషయమని,ఎందుకంటే ఆటలు ఆడడం వలన శారీరకంగానూ మానసికంగానూ ఎదుగుదలకు అవకాశం ఉంటుందన్నారు.మొదటి బహుమతి దాతగా ముజీబ్, రెండవ బహుమతి దాతలుగా గ్రామ పెద్దలు ముందుకు రావడం జరిగింది.గెలుపు పొందిన వారిని బహుమతులు అందించారు ముందుకు వచ్చిన దాతలకు,పత్రికా మిత్రుడు,ఆర్గనైజర్లకు ,ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్గనైజర్ గా ఆర్.శ్రీనివాస్, కే.రవీందర్ రెడ్డి, ఉమర్ అలీ, సూర్య ప్రకాష్ రెడ్డి,ఎండీ.నిరంజన్, ఎండి.ఏజాస్,ఉన్నారు ఈ కార్యక్రమంలో ముజీబ్,అనంత రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జి.కృష్ణ రెడ్డి, సంతాపురం చంద్రకాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి జుబేదాబేగం,ఆర్.సత్తయ్య దేవునిపల్లి రాజు, సత్యం,రెబ్బలమౌని పాండురంగయ్య, కృష్ణారెడ్డి శ్రీనివాసులు,పవన్ రెడ్డి, దస్తయ్య, విష్ణువర్ధన్ రెడ్డి,రమేష్, హనుమంత్,రాంరెడ్డి,కృష్ణయ్య,మేస్త్రి రాములు, శ్రీను,నర్సింలు, సిరాజ్ పాషా, రేషన్ డీలర్ సంపత్ రెడ్డి,బిక్షపతి, లింగం,రాహుల్, శ్రీనివాసులు, సందీప్,బాలు కోమటి శ్రీహరి, షేక్ అబుబకర్, కటిక నాగేష్, శివాజీ, నారాయణ, గ్రామ పెద్దలు క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కొమ్మూరి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం




చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న కుమారుడు కార్తికేయన్ పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొని నల్లనాగుల శ్వేతా వెంకన్న కుమారున్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. సుమారు వెయ్యి మంది పాల్గొన్న ఈ ఫంక్షన్ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్ ,అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, ఎద్దు హరీష్ ,వేముల వెంకట్ గౌడ్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



పిఎసిఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వా లని జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న ధాన్యముకు 2800 రేటును నిర్ణయించిందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీఈవో బాలస్వామి,మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, డైరెక్టర్లు సిద్ధులు, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్ రెడ్డి, బైరగోని దామోదర్ ,స్థానిక రాజయ్య, బెజాడి నాగరాజు, ఉపేందర్ రెడ్డి ,సిద్ధారెడ్డి ,శ్రీను , రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చిన్న భాయ్ పుట్టినరోజు వేడుకలు



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ :15 హాలియా**

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డు నందు భవాని పూజ స్టోర్ మరియు ఎంపోరియం వాస్తవ్యులైనటువంటి ట్రాన్స్ జెండర్ లింగాభవాని యొక్క భర్త యొక్క పుట్టినరోజు 15. 10. 2024 రోజున వేడుక జరుపుకోనున్నారు చిన్న భాయ్ నూరేళ్ళు ఇలాగే మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆశిస్తూ చిన్న భాయ్ యొక్క భార్య లింగభవాని కోరుకుంటున్నారు

## కొమ్మూరిని కలిసిన జంగిటి విద్యనాథ్




**వ్యవసాయం మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన జంగిటి విద్యనాథ్**

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీసు వద్ద జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ లను బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్ కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి , శాలువాలతో సన్మానించారు. నూతనంగా మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైనందుకు శివరాజ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేముల వెంకట్ గౌడ్, జ్యోతి భాస్కర్, దిడిగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెదరాంచర్లలో కన్నడ శాసనం

**రెడ్డి రత్నాకర్ రెడ్డి చరిత్ర పరిశోధకుడు**





ప్రజా గొంతుక /జనగామ జనగామ మండలం, పెదరాంచర్ల గ్రామంలో చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి వెలుగులోకి రాని ఒక శాసనమును గుర్తించారు.గ్రామంలోని రాముల వారి గుట్టకు వెనుక వైపు వెంకన్న బండపై వినాయకుని బొమ్మకు ఎడమ వైపున ఒక బండరాయిపై శాసనం చెక్కబడి ఉంది.డా.మునిరత్నం (డైరెక్టర్ (ఎపిగ్రఫీ), ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ) గారి సహాయంతో పరిశోధకుడు ఈ శాసన వివరాలను తెలిపారు ఇది 9వ శతాబ్దపు నాటి కన్నడ భాష లో వ్రాయబడింది. శాసనము రెండు వరుసల్లో ఉంది1. శ్రీ సాంబేయ సంసారం, 2. భీతం మడిసిడమ్ గణేశుడి శిల్పంను సాంబయ్య అనే వ్యక్తి చెక్కించారని అందులో పేర్కొన్నారు.”డిస్కవరీ మ్యాన్ “ప్రసిద్ధి చెందిన పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి జనగామ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 50 కి పైగా శాసనాలను వెలుగులోకి తెచ్చారు. పురావస్తు శాఖ వీటిని అన్నింటిని పరిష్కరిస్తే జనగామ చరిత్ర సంపూర్ణంగా వెల్లడవుతుందని పరిశోధకుడు భావిస్తున్నారు.

**భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగామకు విచ్చేసిన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జనగామ నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ని శాలువాతో సన్మానం చేశారు.వారి వెంట మార్కెట్ డైరెక్టర్స్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.**



**ప్రజా గొంతుక /జనగామ**